As Passed by the
A.P. Legislative Assembly

Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No.13 ] AMARAVATI, WEDNESDAY, FEBRUARY 6, 2019.

### ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 6th February, 2019.

### L. A. Bill No. 13 of 2019

**A BILL TO ENSURE, ACCELERATED DEVELOPMENT OF BACKWARD CLASSES WITH EMPHASIS ON ACHIEVING EQUALITY IN THE NEXT TEN YEARS FOCUSING ON ECONOMIC, EDUCATIONAL AND HUMAN DEVELOPMENT ALONG WITH ENSURING THE SECURITY AND SOCIAL DIGNITY AND PROMOTING EQUITY AMONG BACKWARD CLASSES, BY EARMARKING A PORTION, IN PROPORTION TO POPULATION OF BACKWARD CLASSES IN THE STATE, OF THE TOTAL PLAN OUTLAY OF THE STATE OF ANDHRA PRADESH AS THE OUTLAY OF THE BACKWARD CLASSES SUB-PLAN OF THE STATE AND ENSURING EFFECTIVE INSTITUTIONAL MECHANISMS FOR THE IMPLEMENTATION AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the seventieth year of the Republic of India as follows:

### CHAPTER - I
### PRELIMINARY

1. (1) This Act may be called the Andhra Pradesh Backward Classes Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) Act, 2019. Short title, extent, commencement, duration and savings.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint, and different dates may be appointed for different provisions of this Act.

Act No.1 of 1891.

(4) It shall ceases to have effect after the expiry of ten years from the date of commencement, except in respect of this done or omitted to be done before such cesser and upon such cesser the Andhra Pradesh General Clauses Act, 1891, shall apply as if this Act had been repealed by a State Act.

Definitions.

**2.** In this Act, unless the context otherwise requires, -

(a) "Backward classes" shall have the meanings assigned respectively under Article 15 and 16 of the Constitution of India as specified by the State Government from time to time.

(b) "Backward classes Sub-Plan (BCSP)" means the Plan approved by the State Council for inclusion in the Annual Plan of the Department to bridge the gap in development of Backward Classes *and* shall include the Backward classes component of general schemes;

(c) "Backward classes Sub-Plan Fund" means a portion of the total plan outlays of the State, in a financial year, as earmarked under the section 3;

(d) "Backward Classes habitation" means any habitation where population of Backward Classes is not less than 40% of the total population of the habitation;

(e) "Backward classes Sub-Plan Schemes" means the Backward Classes Sub-Plan schemes included in the Backward Classes Sub-Plan of the Departments;

(f) "Gaps in development" means differences in development indicators of Backward Classes when compared to the state averages, as may be prescribed particularly relating to human and economic development;

(g) "General Schemes" means schemes included in the Annual Plans of the Departments which benefit all social groups including Backward classes;

(h) "Government" means the State Government of Andhra Pradesh;

(i) "Nodal Agency for BCSP" means the committee headed by Minister of Backward Classes Welfare;

(j) "Nodal Department" means Backward Classes Welfare Department for Backward Classes Sub-Plan;

(k) "Notification" means notification published in the Andhra Pradesh Gazette and the word 'Notified' shall be construed accordingly;

(1) "Prescribed" means prescribed by the Government by rules made under the Act;

(m) "State Council" means State Council for Development of Backward Classes constituted under the Act;

(n) "Sub-Plans" means Backward Classes Sub-Plan (BCSP);

(o) "The Department" means any Government Department concerned with implementation of the plan schemes for the welfare of Backward classes;

## CHAPTER - II

## PLANNING, RESOURCE ALLOCATION FOR BACKWARD CLASSES SUB - PLAN FUNDS AND SCHEMES

*Earmarking of Backward Classes Sub-Plan Fund from Plan outlays.*

**3**. The State shall, in every financial year, earmark ~~in such manner as may be prescribed~~, ~~a portion~~ one third of the total Plan outlays of the State to be called as Backward Classes Sub-Plan Fund:

Provided that, the Fund to be earmarked is determined at least 6 months prior to commencement of the next financial year:

Provided further that, the Backward Classes Sub-Plan Fund outlay shall be revised according to State Annual Plan final outlay and:

Provided also that the expenditure of the BCSP Fund shall be accounted for in the manner hereafter specified in this Act.

*Communication of Plan outlay earmarked Backward Classes as Sub Plan Fund to the departments.*

**4**. The department as may be authorized by the Government shall, every financial year, communicate, in the manner prescribed, to the other departments, a tentative plan outlay out of Backward Classes Sub-Plan Fund as earmarked under Section 3 for preparation of respective department wise Backward Classes Sub-Plan.

*Schemes to be included under the Backward Classes Sub-Plans.*

**5.** The Sub-Plans of the departments shall include only such schemes that secure direct and quantifiable benefits to the Backward Classes individuals or Backward Classes households and that have the potential to bridge the gaps in development following the norms laid down in this Act and the rules made there under:

Provided that the schemes should be consistent with the Annual and Five Year Plans and priorities of the State of Andhra Pradesh as may be communicated by the Planning department.

*Promotion of equity among Backward Classes.*

6. The departments shall prepare Backward Classes Sub-Plan to promote equity in the development among various Castes within Backward Classes and focused development within.

Obligation to cover Backward Classes in general Schemes.

7. The departments shall ensure coverage of Backward Classes in the ongoing general schemes consistent with their eligibility for the same.

Formulation of Backward Classes Sub-Plan schemes and preparation of Sub-Plans by the departments.

8. On receipt of communication under section 4, each department, shall, after estimating the gaps in the development of Backward Classes, prioritize the development needs of Backward Classes through a consultative process, as may be prescribed and shall formulate the Backward Classes Sub-Plan schemes and prepare the Sub-Plans comprising of the Backward Classes Sub-Plan schemes, within the State Plan priorities as communicated under section 5.

Submission of Sub-Plan proposed to be included in the Annual Plan for appraisal.

9. Each Department, excluding the departments separately notified under this Act, shall submit each year, to the respective Nodal Departments, the Sub-Plans comprising of Backward Classes Sub-Plan Schemes proposed to be included in the Annual Plans, for appraisal by the Nodal Agency concerned, within the time frame and in the format, as may be prescribed.

## CHAPTER-III

## APPRAISAL, ALLOCATION OF BACKWARD CLASSES SUB-PLAN FUND AND APPROVAL OF THE SUB-PLAN

Appraisal of the Backward Classes Sub- Plan Schemes by the Nodal Agencies.

10. The Nodal Agency for Backward Classes Sub-Plan, shall take up appraisal of the Backward Classes Sub-Plan Schemes submitted by departments, to ensure conformity with the conditions and norms laid down in the Act.

Allocation of Backward Classes Sub- Plan Fund for financing the Backward Classes Sub-Plan Schemes included in the Sub-Plan.

11. The respective Nodal Agency, while indicating allocation of Backward Classes Sub-Plan Fund to the Backward Classes Sub-Plan Schemes shall follow the following norms namely; -

(a) For schemes exclusively benefiting Backward Classes individuals or Backward Classes households, 100% of scheme cost shall be allocated and accounted for under Backward Classes Sub-Plan fund.

(b) For schemes benefiting Backward Classes habitations, 100% of scheme cost shall be allocated and accounted for under Backward Classes Sub-Plan fund in case of other habitations the cost shall be allocated and accounted for under Backward Classes Sub-Plan in proportion of the population of the Backward Classes;

(c) For general schemes, included in the Sub-Plans, benefitting Backward Classes individuals or households, along with others, the scheme cost shall be allocated and accounted for under Backward Classes Sub-Plan, in proportion to the Backward Classes beneficiaries covered;

(d) In respect of non-divisible infrastructure works a portion of the scheme cost as may be determined by the Government shall be deemed to have been attributed for Backward Classes Sub-Plan.

12. The schemes that fulfill the norms laid down in the Act shall be recommended by Nodal Agency for Backward Classes Welfare for inclusion in the Annual Plan proposals of the departments and aggregated for placing before the State Council for Development of Backward Classes, for consideration and approval as a pre-budget process. Recommendation by the Nodal Agencies and Nodal Department.

## CHAPTER-IV

## BUDGET PROVISIONING DISTRIBUTION AND STRENGTHENING OF IMPLEMENTATION MACHINERY

13. The budget approved by the State Council for Backward Classes Sub-Plan shall be included in the Demands for Grants for the departments under the relevant head of account for the Backward Classes Sub-Plan. Budget allocations.

14. There shall be an exclusive Secretary, Finance in Finance Department for performing the functions relating to Budget implementation and allocation according to the provisions of this Act within the overall discipline of the ways and means positions as determined by the Finance department. Backward Classes Sub-Plan wing in Finance Department.

15. Budget Release Orders shall be issued to each department, for the amount provided in the Budget Estimates for Backward Classes Sub- Plan immediately after passing of the budget by the State Legislature in accordance with the schedule and norms prescribed. Budget Release Orders.

## CHAPTER - V

## INSTITUTIONAL ARRANGEMENTS

**16.** (1) As soon as may be, after the commencement of this Act, the Government shall, by notification, constitute a Council under the Chief Minister, to be known as the State Council for Development of Backward Classes to exercise the powers conferred and to perform the functions assigned to it under the Act and the rules made thereunder. State Council for Development of Backward Classes.

(2) The State council shall meet at least twice in a year.

**17.** The State Council shall: - Functions of the State Council.

(a) Advise the State Government on all the policy matters relating to Backward Classes Sub-Plan;

(b) Suggest measures for proper planning and implementation of the schemes by the departments;

(c) Approve the Annual Backward Classes Sub-Plan proposals of the Departments;

(d) Perform such other functions as may be prescribed.

18. (1) Nodal Agencies headed by Minister of Backward Classes Welfare, shall be constituted in the manner prescribed, for Backward Classes Sub-Plan and shall exercise the powers conferred and perform the functions assigned under this Act. Nodal agency and Nodal Department.

(2) The Backward Classes Welfare Department shall act as Nodal Department for assisting the respective Nodal Agency to perform its functions and exercise its powers.

Functions of Nodal Agency and Nodal Department.

**19.** The Nodal Agency with the assistance of the Nodal Department shall:

(1) Evaluate and appraise Backward Classes Sub-Plan proposed by the departments for ensuring conformity to the provisions of this Act;

(2) Prepare State Backward Classes Sub-Plan for placing before the State Council for Development of Backward Classes for consideration and approval;

(3) Recommend reallocation of Backward Classes Sub-Plan funds from a department to other department;

(4) Review the implementation and monitoring of the Backward Classes Sub-Plan programme;

(5) Identify impediments and suggest measures for overcoming the impediments;

(6) Co-ordinate with the departments for preparation of State Level and district level Backward Classes Sub-Plan;

(7) Maintain transparency in expenditure; maintain scheme wise; district wise, village wise and beneficiary wise details as may be prescribed; set up a web portal for tracking the progress of the implementation, expenditure, output and outcome indicators as may be prescribed of Backward Classes Sub-Plan;

(8) Facilitate at least annual social auditing of expenditure of Backward Classes Sub-Plan funds and facilitate analysis of improvement in Human Development Index against the projections for the State and district:

Provided that the directions of the Nodal Agency shall be binding on the Departments.

Administrative and technical support to Nodal Department for Backward Classes Sub-Plan.

**20.** The Government shall appropriately strengthen the Nodal Departments of Backward Classes Welfare with an Administrative and Technical Support Unit and a Sub-Plan Research Centre as may be prescribed, to perform the functions and discharge the duties assigned to it and to assist the respective Nodal Agency.

Department level Sub-Plan Support Unit.

**21.** The departments as identified by the State Council may establish a Sub-Plan Support Unit, as may be prescribed to manage the Backward Classes Sub-Plan.

Implementation of Backward Classes Sub-Plan schemes in the districts.

**22.** (1) The Government shall constitute a District Monitoring Committee in each district with the District Collector as its Chairman, which shall be responsible for implementation of the Backward Classes Sub-Plan in the district.

(2) The District Planning Committees of each district shall review the implementation of Backward Classes Sub-Plan, periodically.

Institutional strengthening for effective implementation and monitoring.

**23.** The respective departments of Government shall take such measures as may be necessary for institutional strengthening of State, District and Sub-District units by providing necessary guidelines, staff and training to the staff in the manner prescribed, for effective implementation and monitoring.

## CHAPTER-VI

## TRANSPARENCY AND ACCOUNTABILITY IN THE IMPLEMENTATION OF BACKWARD CLASSES SUB-PLAN

Transparency and accountability.

**24.** (1) Each department shall ensure transparency and accountability at all levels in the implementation of Backward Classes Sub-Plan schemes.

(2) Each department shall, host the documents, as may be prescribed in public domain.

Incentives and penalties.

**25.** Government shall formulate and appropriate scheme, to award incentives for commendable performance and disincentives for proven negligence and lack of due diligence, in discharge of responsibilities under this Act by any functionary or official concerned:

Provided that disciplinary action shall be governed by the relevant service/disciplinary rules applicable to the Government officials and functionaries.

Annual Report to be placed before State Legislature.

**26.** The Nodal agency shall place before the State Legislature, an Annual Report on outcome of implementation of Backward Classes Sub-Plan containing department-wise achievements and the un-utilized funds during the financial year under report.

Power to make Rules.

27. (1) Subject to the other provisions of this Act,the Government may, by notification, make rules for carrying out all or any of the purposes of this Act.

(2) In particular and without prejudice to the generality of the foregoing power, such rules may provide for all or any of the following matters, namely:

(a) Determination of gaps in development of Backward Classes under section 2 (b);

(b) Earmarking Backward Classes Sub-Plan Funds from the plan outlays under section 3;

(c) Identification of Backward Classes Sub-Plan Schemes and preparation of Sub-Plans by the departments under section 8;

(d) Preparation of budget proposal of Backward Classes Sub-Plan for appraisal by the Nodal Departments under section 9;

(e) Strengthen the Finance Department for monitoring expenditures under the Backward Classes Sub-Plan under section 14;

(f) Constitution of, and transaction of business in the State Council for development of Backward Classes; the qualification, disqualification and other allowances to the non-official members of the State Council under section 16;

(g) Constitution of Nodal Agencies for Backward Classes Sub-Plan under section 18;

(h) Maintenance of a web portal by the Nodal Agency under section 19;

(i) Constitution of Administrative and Technical Support Unit in respective Nodal Department for Backward Classes Sub-Plan under section 20;

(j) Constitution of Sub-Plan Support Unit at department level under section 21;

(k) Constitution of District Monitoring Committees and the connected matters under section 22;

(l) Institutional strengthening at State, district and sub-district level for ensuring effective implementation, awareness, mass contact programme, social audit and monitoring of Backward Classes Sub- Plan under section 23; and

(m) Procedures for ensuring transparency and accountability in the implementation of Backward Classes Sub-Plan under section 24.

(3) Every rule made under this Act shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

Power to remove difficulties.

**28.** (1) If any difficulty arises in giving effect to the provisions of the Act, the Government may, by order, make such provisions or give such directions not inconsistent with the provisions of the Act as may appear to it to be necessary or expedient for the removal of the difficulty:

Provided that no such power shall be exercised after the expiry of a period of two years from the commencement of this Act.

(2) Every order made under this section shall be laid, as soon as it is made, before each House of the State Legislature.

## STATEMENT OF OBJECTS AND REASONS

It has inter alia been resolved in the Preamble of the Constitution of India to secure to all its citizens, justice, social, economic and political and equality of status and of opportunity, amongst others.

It shall be the duty of the State to apply the Directive Principles of State Policy under Part IV of the Constitution of India in making laws and according to article 46 under said Part, the State shall promote with special care the educational and economic interests of the weaker sections of the people.

Government of Andhra Pradesh is committed for the development of Backward Classes in the State. To ensure the social, economic and educational development of the Backward Classes and make the backward classes people part of inclusive growth of the state, the Government has taken effective steps by providing 29% reservations in education and employment apart from taking up various welfare activities exclusively for them. Government has also ensured at least 34% representation for backward classes in all local bodies of the state by providing reservation for them to ensure their role in the decision making process.

Government, with a view to give more focus to the all-round development of backward classes in the state, have decided to earmark certain portion of funds from the total plan outlay of the State for the exclusive development of backward classes under Backward Classes Sub Plan with effect from the financial year 2015-16 to secure direct and quantifiable benefits to the individuals/households/ habitations of Backward Classes to bridge the developmental gaps.

Government, to ensure scrupulous implementation of Backward Classes Sub Plan, have decided to enact Backward Classes Sub Plan Act on the lines of Scheduled Castes Sub Plan/Tribal Sub Plan Act, 2013. Accordingly, it has been decided to undertake a legislation and provide the following matters in the said legislation: -

i. earmarking of Backward Classes Sub Plan Fund from plan outlays.

ii. allocation of Backward Classes Sub Plan Fund to various departments.

iii. criteria for allocation of Backward Classes Sub Plan Funds to be specified for better targeting of Backward Classes population/areas along with norms for attributing expenditure to Backward Classes Sub Plan.

iv. promotion of equity in development among Backward Classes.

v. planning and appraisal process for the Sub-Plans to be clearly outlined.

vi. State and District level institutional mechanisms to be strengthened for effective implementation, monitoring and evaluation;

vii. ensure transparency and accountability at all levels in the State Government in implementation of the schemes.

viii. establish a comprehensive Management Information System to monitor the outcomes.

ix. provision of social audit of the Sub-Plans every year.

The Bill seeks to achieve the above objects.

**KINJARAPU ATCHANNAIDU**
MINSTER FOR TRANSPORT, BC WELFARE &
EMPOWERMENT, HANDLOOMS & TEXTILES

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

**Clauses 1(3), 3, 4, 5, 8, 9, 15, 16, 17(d), 18(1), 20, 21, 23, 24(2), 27 and 28** of the Bill authorize the Government to issue notification or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act and such rules so made or notifications issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**KINJARAPU ATCHANNAIDU**
MINSTER FOR TRANSPORT, BC WELFARE &
EMPOWERMENT, HANDLOOMS & TEXTILES

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Backward Classes Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KINJARAPU ATCHANNAIDU**
MINSTER FOR TRANSPORT, BC WELFARE & EMPOWERMENT, HANDLOOMS & TEXTILES

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c.)

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2019, ఫిబ్రవరి నెల, 6వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2019లోని 13వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళికా వ్యయ మొత్తములోని ఒక భాగమును రాష్ట్రములోని వెనుకబడిన తరగతుల జనాభాకు దామాషాలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక వ్యయముగా ప్రత్యేకించడం ద్వారా వెనుకబడిన తరగతుల వారికి భద్రత మరియు సామాజిక హోదాతోపాటు వారి మధ్య సమధర్మాన్ని పెంపొందించేందుకుగాను రాగల పది సంవత్సరములలో ఆర్థిక, విద్యాపరమైన మరియు మానవాభివృద్ధిపై కేంద్రీకరిస్తూ సమానత్వాన్ని సాధించిన మీదట వెనుకబడిన తరగతుల వారు త్వరితగతిన అభివృద్ధిచెందుతారని నొక్కిచెప్పేందుకు మరియు దీనిని అమలుపరచేందుకు సమర్థవంతముగల సంస్థాపరమైన యంత్రాంగాలను ఏర్పాటు చేయడా కి మరియని దానికి సంబంధించిన లేక ఆనుషంగిక విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

### అధ్యాయము - 1

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళిక రచన, కేటాయింపు మరియు వినియోగము) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ, ప్రారంభము, కాలావధి మరియు వ్యావృత్తులు.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికిని విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతపు చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును మరియు ఈ చట్టము యొక్క వేరు వేరు నిబంధనలకు వేరు వేరు తేదీలను నియతము చేయవచ్చును.

(4) అట్టి బాధ్యతా నివృత్తికి ముందు చేసిన పనులకు లేక చేయుటను వదలివేసిన పనులకు సంబంధించి తప్ప, ప్రారంభపు తేదీ నుండి పది సంవత్సరములు ముగిసిన తరువాత ఇది ప్రభావరహితమగును మరియు అట్టి బాధ్యతా నివృత్తి మీదట, ఒక రాష్ట్ర చట్టము ద్వారా ఈ చట్టము రద్దు చేయబడిన ఎట్లో అట్లే ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891 వర్తించవలెను. 1891లోని 1వ చట్టము.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "వెనుకబడిన తరగతులు" అను పదములు భారత సంవిధానము యొక్క 15 మరియు 16 అనుచ్ఛేదముల క్రింద రాష్ట్ర ప్రభుత్వముచే ఆయా సమయములందు నిర్దిష్టపరచబడిన విధంగా వరుసగా వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండవలెను;

(బి) "వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక (బి.సి.ఎస్.పి)" అనగా వెనుకబడిన తరగతుల అభివృద్ధిలోని అంతరమును తగ్గించుటకు శాఖ యొక్క వార్షిక ప్రణాళికలో చేర్చుటకై రాష్ట్ర మండలిచే ఆమోదించబడిన ప్రణాళిక అని అర్థము మరియు ఇందులో సాధారణ పథకములలోని వెనుకబడిన తరగతుల భాగము చేరియుండును;

(సి) "వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఒక ఆర్థిక సంవత్సరములో, రాష్ట్రపు మొత్తం ప్రణాళికా వ్యయములలో కేటాయించబడిన ఒక భాగము అని అర్థము;

(డి) "వెనుకబడిన తరగతుల నివాసస్థానం" అనగా నివాస స్థానం యొక్క మొత్తం జనాభాలో వెనుకబడిన తరగతుల జనాభా 40% కంటే తక్కువ కాకుండా ఉన్న ఏదేని నివాస స్థానము అని అర్థము;

(ఇ) "వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములు" అనగా శాఖల యొక్క వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికలో చేర్చబడిన వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములు అని అర్థము;

(ఎఫ్) "అభివృద్ధిలోని అంతరాలు" అనగా ప్రత్యేకించి మానవ మరియు ఆర్థికాభివృద్ధికి సంబంధించి విహితపరచబడు రీతిలో రాష్ట్ర సగటులతో పోల్చినపుడు వెనుకబడిన తరగతుల అభివృద్ధి సూచికలలోని తేడాలు అని అర్థము;

(జి) "సాధారణ పథకములు" అనగా వెనుకబడిన తరగతుల సామాజిక వర్గములన్నింటి ప్రయోజనము కొరకు శాఖల వార్షిక ప్రణాళికలలో చేర్చబడిన పథకములు అని అర్థము;

(హెచ్) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(ఐ) "బి.సి.ఎస్.పి. కొరకు నోడల్ ఏజెన్సీ" అనగా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి నేతృత్వము వహించే కమిటీ అని అర్థము;

(జె) "నోడల్ శాఖ" అనగా వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అని అర్థము;

(కె) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు 'అధిసూచిత' అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(ఎల్) "విహితపరచబడిన" అనగా ప్రభుత్వముచే ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఎమ్) "రాష్ట్ర మండలి" అనగా ఈ చట్టము క్రింద వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేయబడిన రాష్ట్ర మండలి అని అర్థము;

(ఎన్) "ఉప-ప్రణాళికలు" అనగా వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక (బిసియస్పి) అని అర్థము;

(ఓ) "శాఖ" అనగా వెనుకబడిన తరగతుల సంక్షేమము కొరకైన ప్రణాళిక పథకముల అమలుకు సంబంధించిన ఏదేని ప్రభుత్వ శాఖ అని అర్థము.

## అధ్యాయము - 2
## వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధులు మరియు పథకముల కొరకు ప్రణాళికా రచన, వనరుల కేటాయింపు

3. రాష్ట్రము, రాష్ట్ర ప్రణాళికా వ్యయముల మొత్తములోని ఒక భాగమును విహితపరచబడు రీతిలో ప్రతి ఆర్థిక సంవత్సరము వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధి అను పిలువబడు నిధికి ప్రత్యేకించవలెను: ప్రణాళికా వ్యయముల నుండి వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధి ప్రత్యేకింపు.

అయితే, ప్రత్యేకించవలసియున్న నిధిని తరువాతి ఆర్థిక సంవత్సర ప్రారంభమునకు కనీసము 6 మాసములకు ముందుగా నిర్ధారించవలెను;

అయితే ఇంకనూ, వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి వ్యయమును, రాష్ట్ర వార్షిక తుది ప్రణాళికా వ్యయము ననుసరించి సవరించవలెను; మరియు

అంతేకాక ఇంకనూ, బి.సి.ఎస్.పి. నిధి ఖర్చును ఈ చట్టములో ఇకమీదట నిర్దిష్టపరచబడిన రీతిలో లెక్క వ్రాయవలెను.

4. ప్రభుత్వముచే ప్రాధికారమొసగబడు శాఖ, ప్రతి ఆర్థిక సంవత్సరములో 3వ పరిచ్ఛేదము క్రింద సంబంధిత శాఖవారి వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక తయారు చేయుటకుగాను, వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధికి ప్రత్యేకించిన తాత్కాలిక ప్రణాళికా వ్యయమును విహితపరచబడిన రీతిలో ఇతర శాఖలకు తెలియపరచవలెను. వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధిగా ప్రత్యేకించబడిన ప్రణాళికా వ్యయము యొక్క సమాచారమును శాఖలకు తెలియచేయుట.

5. శాఖల ఉప-ప్రణాళికలలో వెనుకబడిన తరగతుల వ్యక్తులు లేదా వెనుకబడిన తరగతుల కుటుంబాలు ప్రత్యక్ష మరియు పరిణామాత్మకమైన ప్రయోజనములు కలిగించునట్టి పథకములు మాత్రమే చేరియుండును మరియు అవి చట్టము మరియు దాని క్రింద చేయబడిన నియమములలో ఉన్నట్టి ప్రమాణాల ననుసరిస్తూ అభివృద్ధిలోని అంతరాలను తొలగించే సామర్థ్యం కలిగి ఉండును: పథకములను వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికల క్రింద చేర్చవలసివుండుట.

అయితే, పథకములు ప్రణాళికా శాఖచే తెలియజేయబడు విధంగా వార్షిక మరియు పంచవర్ష ప్రణాళికలకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉండవలెను.

6. శాఖలు, వెనుకబడిన తరగతులలోని వివిధ వర్గముల మధ్య అభివృద్ధిలో సమధర్మాన్ని పెంపొందించేందుకు మరియు అభివృద్ధి కేంద్రీకరణకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికలను తయారు చేయవలెను. వెనుకబడిన తరగతుల మధ్య సమధర్మాన్ని పెంపొందించుట.

7. శాఖలు, కొనసాగుచున్న సాధారణ పథకములలో వాటి కొరకు వారి అర్హతకు అనుగుణంగా వెనుకబడిన తరగతుల ప్రస్తావన ఉండే విధంగా చూడవలెను. సాధారణ పథకములలో వెనుకబడిన తరగతుల ప్రస్తావన ఉండుటకై బాధ్యత.

8. 4వ పరిచ్ఛేదము క్రింద సమాచారమందిన మీదట, ప్రతీ శాఖ, వెనుకబడిన తరగతుల అభివృద్ధిలోని అంతరాలను అంచనా వేసిన మీదట విహితపరచబడు విధంగా సంప్రదింపుల ప్రక్రియ ద్వారా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అవసరాలకు ప్రాధాన్యతనివ్వవలెను మరియు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములను రూపొందించవలెను మరియు 5వ పరిచ్ఛేదము క్రింద తెలియజేయబడిన విధంగా వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములను కూడియుండిన ఉప ప్రణాళికలను తయారు చేయవలెను. శాఖలచే వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములు రూపొందించుట మరియు ఉప-ప్రణాళికలు తయారు చేయుట.

మదింపుకై వార్షిక ప్రణాళికలో చేర్చుటకు ప్రతిపాదించిన ఉప-ప్రణాళికలను సమర్పించుట.

9. ప్రతి సంవత్సరము, ఈ చట్టము క్రింద ప్రత్యేకముగా అధిసూచించిన శాఖలను మినహాయించి ప్రతీ శాఖ, సంబంధిత, నోడల్ ఏజెన్సీచే మదింపు చేయబడుటకు నిర్ధారిత సమయములో మరియు విహితపరచబడు రీతిలో, వార్షిక ప్రణాళికలో చేర్చుటకు ప్రతిపాదించిన వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములతో కూడిన ఉప-ప్రణాళికలను సంబంధిత నోడల్ శాఖలకు సమర్పించవలెను.

## అధ్యాయము - 3

## వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధి మదింపు, కేటాయింపు మరియు ఉప-ప్రణాళిక ఆమోదము

నోడల్ ఏజెన్సీలచే వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకముల మదింపు.

10. వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకైన నోడల్ ఏజెన్సీ, చట్టములో నున్న షరతులు మరియు ప్రమాణములకు అనుగుణంగా ఉండునట్లు చూచుటకు వివిధ శాఖలచే సమర్పించబడిన వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకముల మదింపును చేపట్టవలెను.

ఉప ప్రణాళికలలో చేర్చబడిన వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి కేటాయింపు.

11. సంబంధిత నోడల్ ఏజెన్సీ, వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా పథకములకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి కేటాయింపును సూచించునపుడు, ఈ క్రింది ప్రమాణములను పాటించవలెను, అవేవనగా:-

(ఎ) కేవలం వెనుకబడిన తరగతుల వ్యక్తులకు లేదా వెనుకబడిన తరగతుల కుటుంబాలకు ప్రత్యేకించి ప్రయోజనం చేకూర్చే పథకాలకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి క్రింద 100% పథకపు ఖర్చు కేటాయించవలెను మరియు లెక్క చెప్పవలెను;

(బి) వెనుకబడిన తరగతుల నివాస స్థానములకు ప్రయోజనం చేకూర్చే పథకాలకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి క్రింద 100% పథకపు ఖర్చు కేటాయించవలెను. ఇతర నివాస స్థానముల విషయంలో వెనుకబడిన తరగతుల జనాభా దామాషాలో వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక క్రింద ఖర్చును కేటాయించవలెను మరియు లెక్క చెప్పవలెను;

(సి) ఇతరులతోపాటు వెనుకబడిన తరగతుల వ్యక్తులు లేదా వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే ఉప-ప్రణాళికలలో చేర్చబడిన సాధారణ పథకాల ద్వారా ప్రయోజనం పొందే వెనుకబడిన తరగతులకు జనాభా దామాషాలో వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి క్రింద పథకపు ఖర్చును కేటాయించవలెను మరియు లెక్క చెప్పవలెను;

(డి) అవిభాజ్య మౌలిక సదుపాయ పనుల విషయంలో, పథకపు ఖర్చులోని ఒక భాగమును ప్రభుత్వం నిర్ధారించే విధంగా వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా నిధి క్రింద కేటాయించబడినట్లు భావించబడవలెను.

నోడల్ ఏజెన్సీలు మరియు నోడల్ శాఖచే సిఫారసు.

12. చట్టములో నిబంధించబడిన ప్రమాణాలను పాటించే పథకాలు శాఖల యొక్క వార్షిక ప్రణాళిక ప్రతిపాదనలలో చేర్చేందుకు వెనుకబడిన తరగతుల సంక్షేమ నోడల్ ఏజెన్సీచే సిఫారసు చేయబడవలెను మరియు బడ్జెటు పూర్వ ప్రక్రియ పరిశీలన మరియు ఆమోదం కోసం వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకైన రాష్ట్రమండలి సమక్షమున ఉంచవలెను.

## అధ్యాయము - 4
## అమలు యంత్రాంగమునకు బడ్జెటును సమకూర్చుట, పంపిణీ మరియు దానిని పటిష్టపరచుట.

13. వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక రాష్ట్ర మండలిచే ఆమోదించబడిన బడ్జెటును వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకైన సంబంధిత ఖాతాపద్దు క్రింద శాఖల కొరకైన గ్రాంట్ల డిమాండ్లలో చేర్చవలెను. బడ్జెటు కేటాయింపులు.

14. ఈ చట్టము యొక్క నిబంధనల ప్రకారము బడ్జెటు అమలు మరియు కేటాయింపుకు సంబంధించి కృత్యములను నిర్వర్తించుట కొరకు విహితపరచబడిన రీతిలో ఆర్థనోపాయాల స్థితిని, ఆర్థిక క్రమశిక్షణలో ఆర్థిక శాఖ నిర్ధారించునట్లుగా ప్రభుత్వము తగు విధంగా ఆర్థిక శాఖను పటిష్టపరచవలెను. ఆర్థిక శాఖలో వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక విభాగం.

15. రాష్ట్ర శాసనమండలి బడ్జెటును ఆమోదించిన వెనువెంటనే, విహితపరచబడిన అనుసూచి మరియు ప్రమాణాల ననుసరించి వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకు బడ్జెటు అంచనాలలో సమకూర్చబడిన మొత్తమునకు ప్రతి శాఖకు బడ్జెటు విడుదల ఉత్తర్వులను జారీ చేయవలెను. బడ్జెటు విడుదల ఉత్తర్వులు.

## అధ్యాయము - 5
## సంస్థాగతమైన ఏర్పాట్లు

16. (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత వెనువెంటనే, ప్రభుత్వము, అధిసూచన ద్వారా, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకైన రాష్ట్ర మండలిగా పిలువబడే మండలిని చట్టము మరియు దాని క్రింద చేయబడిన నియమముల క్రింద దానికి ఒసగబడిన అధికారములను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుటకు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయవలెను. వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకు రాష్ట్ర మండలి.

(2) రాష్ట్ర మండలి ఒక సంవత్సరములో కనీసం రెండుసార్లు సమావేశము కావలెను.

17. రాష్ట్ర మండలి,- రాష్ట్ర మండలి కృత్యములు.

(ఎ) వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికకు సంబంధించిన విధానపరమైన విషయాలలో రాష్ట్ర ప్రభుత్వమునకు సలహా ఇచ్చుట;

(బి) శాఖలచే పథకాల తాలూకు సక్రమమైన ప్రణాళిక మరియు అమలు కొరకు చర్యలను సూచించుట;

(సి) శాఖల యొక్క వార్షిక వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక ప్రతిపాదనలను ఆమోదించుట;

(డి) విహితపరచబడు ఇతర కృత్యములను నిర్వర్తించుట,

చేయవలెను.

18. (1) వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకు విహితపరచబడు రీతిలో వరుసగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి అధిపతిగా నోడల్ ఏజెన్సీలు ఏర్పాటు చేయబడవలెను మరియు ఈ చట్టము క్రింద వాటికి ఒసగబడిన అధికారములను వినియోగించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను. నోడల్ ఏజెన్సీ మరియు నోడల్ శాఖ.

(2) ఆయా నోడల్ ఏజెన్సీలు తమ కృత్యములను నిర్వర్తించుటలోను, అధికారములను వినియోగించుటలోను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ నోడల్ శాఖగా వ్యవహరించవలెను.

నోడల్ ఏజెన్సీ మరియు నోడల్ శాఖ యొక్క కృత్యములు.

19. సంబంధిత నోడల్ శాఖ సహాయంతో సంబంధిత నోడల్ ఏజెన్సీ ఈ క్రింది విధంగా వ్యవహరించవలెను:

(1) ఈ చట్టపు నిబంధనలకు అనుగుణంగా శాఖలు ప్రతిపాదించిన వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను మదింపు చేయుట;

(2) రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను తయారు చేసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకైన రాష్ట్ర మండలి సమక్షమున పరిశీలన మరియు ఆమోదము నిమిత్తం ఉంచుట;

(3) ఒక శాఖ నుండి మరొక శాఖకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధులను తిరిగి ద్రవ్య వినియోజనమునకు సిఫారసు చేయుట;

(4) వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కార్యక్రమం యొక్క అమలును మరియు పర్యవేక్షణను పునరీక్షించుట;

(5) అవరోధాలను గుర్తించి వాటిని అధిగమించు నిమిత్తం చర్యలను సూచించుట;

(6) రాష్ట్రస్థాయి మరియు జిల్లా స్థాయి వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను తయారు చేయు నిమిత్తం శాఖలను సమన్వయపరచుట;

(7) విహితపరచబడు విధంగా వ్యయములో పారదర్శకతను పాటించుట, పథకము వారీగా, జిల్లా వారీగా, గ్రామవారీగా, లబ్ధిదారుల వారీగా, వివరములను నిర్వహించుట; విహితపరచబడు విధంగా వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక యొక్క అమలు ప్రగతి, వ్యయము, ఫలితాలు మరియు పరిణామ సూచికలను గమనించేందుకు గాను ఒక వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేయుట;

(8) వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధుల యొక్క వ్యయమును వార్షిక సామాజిక ఆడిటుకు వీలు కలిగించుట మరియు రాష్ట్ర మరియు జిల్లా ప్రణాళికలకు విరుద్ధముగా మానవ అభివృద్ధి సూచికలో పెరుగుదలను సమీక్షించుటకు వీలు కల్పించుట;

అయితే, నోడల్ ఏజెన్సీ యొక్క ఆదేశములను పాటించవలసిన బాధ్యత శాఖలపై ఉంటుంది.

వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకు నోడల్ శాఖకు పరిపాలన మరియు సాంకేతిక సహాయము.

20. ప్రభుత్వము నోడల్ శాఖలైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలకు సంబంధిత నోడల్ ఏజెన్సీలకు సహాయకారిగా దానికి అప్పగించబడిన కృత్యములను నిర్వర్తించడానికి విధులను నిర్వహించడానికి విహితపరచబడిన విధముగా పరిపాలన మరియు సాంకేతిక సహాయక యూనిట్‌తో మరియు ఉప-ప్రణాళిక పరిశోధన కేంద్రముతో తగు విధముగా పటిష్టపరచవలెను.

శాఖ స్థాయిలో ఉప-ప్రణాళిక సహాయ యూనిటు.

21. రాష్ట్ర మండలిచే గుర్తించబడిన విధంగా శాఖలు, వాటికి సంబంధించిన వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను నిర్వహించడానికి విహితపరచబడిన విధంగా ఉప-ప్రణాళిక సహాయ యూనిట్‌ను ఏర్పాటు చేసుకొనవచ్చును.

22. (1) ప్రభుత్వం, జిల్లా కలెక్టరు ఛైర్మనుగా జిల్లా పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయవలెను. సదరు కమిటీ ఆయా జిల్లాలలో వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక అమలుకు బాధ్యత వహించవలెను. జిల్లాలలో వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక పథకాల యొక్క అమలు.

(2) ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయబడిన జిల్లా ప్రణాళిక కమిటీలు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక యొక్క అమలును నియతకాలికంగా పునరీక్షించవలెను.

23. సమర్థవంతమైన అమలును పర్యవేక్షించేందుకు అవసరమైన సిబ్బందిని మార్గదర్శకాలు మరియు విహితరీతిలో సిబ్బందికి శిక్షణ ఇప్పించుట ద్వారా రాష్ట్ర, జిల్లా మరియు ఉప-జిల్లా యూనిట్లను సంస్థాపరంగా పటిష్టపరచే దిశగా ప్రభుత్వం యొక్క సంబంధిత శాఖలు అవసరమైనట్టి చర్యలు తీసుకొనవలెను. సమర్థవంతమైన అమలును పర్యవేక్షణను మరియు సంస్థాపరంగా పటిష్టపరచుట.

## అధ్యాయము - 6
## వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక యొక్క అమలులో పారదర్శకత మరియు జవాబుదారీతనం

24. (1) ప్రతి శాఖ, వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక పథకముల అమలులో అన్ని స్థాయిలలోను పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉండునట్లు చూడవలెను. పారదర్శకత మరియు జవాబుదారీతనం.

(2) ప్రతి శాఖ, ప్రజా పరిధిలోని దస్తావేజులను విహితపరచబడు విధంగా నిర్వహించవలెను.

25. ఈ చట్టము క్రింద బాధ్యతలను నెరవేర్చడంలో ఎవరేని అధికారి లేదా సంబంధిత నిర్వాహకుని యొక్క ప్రశంసనీయమైన పనితనానికి ప్రోత్సాహకములను లేదా నిరూపితమైన ఉపేక్షకు మరియు తగిన శ్రద్ధ వహించకపోవడానికి శిక్షించేందుకు ప్రభుత్వం ఒక సముచిత పథకమును రూపొందించవలెను: ప్రోత్సాహకములు మరియు పెనాల్టీలు.

అయితే, ప్రభుత్వ అధికారులకు మరియు నిర్వాహకులకు వర్తించదగు సంబంధిత సేవా క్రమశిక్షణ నియమముల ద్వారా/క్రమశిక్షణా చర్యను నిర్వహించవలెను.

26. నోడల్ ఏజెన్సీ, ఒక ఆర్థిక సంవత్సరములో వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక యొక్క అమలు ఫలితమును, శాఖవారీగా సాధించిన విజయాలు మరియు శాఖ యొక్క వినియోగించని నిధుల గురించిన వివరములతో కూడిన ఒక వార్షిక నివేదికను శాసనమండలి సమక్షంలో ఉంచవలెను. వార్షిక నివేదికను శాసనమండలి సమక్షమున ఉంచవలసి ఉండుట.

27. (1) ఈ చట్టపు ఇతర నిబంధనలకు లోబడి, ప్రభుత్వము ఈ చట్టపు ప్రయోజనములన్నింటిని గాని వాటిలో వేటినైనను గాని నెరవేర్చుటకు అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించి, పైన చెప్పబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండ, అట్టి నియమములు ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 2(బి) పరిచ్ఛేదము క్రింద వెనుకబడిన తరగతుల అభివృద్ధిలోని అంతరములను నిర్ధారణ చేయటం;

(బి) 3వ పరిచ్ఛేదము క్రింద ప్రణాళిక నిర్వహణ వ్యయముల నుండి వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధులను ప్రత్యేకించడం;

(సి) 8వ పరిచ్ఛేదము క్రింద శాఖలచే వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక పథకములను గుర్తించి, ఉప ప్రణాళికలను తయారు చేయడం;

(డి) 9వ పరిచ్ఛేదము క్రింద నోడల్ శాఖలచే మదింపు కొరకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక యొక్క బడ్జెటు ప్రతిపాదనను తయారుచేయడం;

(ఇ) 14వ పరిచ్ఛేదము క్రింద వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక క్రింద వ్యయములను పర్యవేక్షించుటకు ఆర్థిక శాఖను పటిష్టపరచుట;

(ఎఫ్) 16వ పరిచ్ఛేదము క్రింద వెనుకబడిన తరగతుల అభివృద్ధి రాష్ట్ర మండలి ఏర్పాటు, కార్యకలాప నిర్వహణ, రాష్ట్ర మండలి అనధికార సభ్యుల అర్హత, అనర్హత మరియు ఇతర భత్యములు;

(జి) 18వ పరిచ్ఛేదము క్రింద వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకు నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేయుట;

(హెచ్) 19వ పరిచ్ఛేదము క్రింద నోడల్ ఏజెన్సీచే ఒక వెబ్‌పోర్టల్‌ను నిర్వహించడం;

(ఐ) 20వ పరిచ్ఛేదము క్రింద వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక కొరకు సంబంధిత నోడల్ శాఖలో పరిపాలన మరియు సాంకేతిక మరియు సాంకేతిక సహాయక యూనిట్‌ను ఏర్పాటు చేయుట;

(జె) 21వ పరిచ్ఛేదము క్రింద శాఖ స్థాయిలో ఉప-ప్రణాళిక సహాయక యూనిట్‌ను ఏర్పాటు చేయుట;

(కె) 22వ పరిచ్ఛేదము క్రింద జిల్లా పర్యవేక్షణ కమిటీలను మరియు దానికి సంబంధిత విషయములను ఏర్పాటు చేయుట;

(ఎల్) 23వ పరిచ్ఛేదము క్రింద వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను సమర్థవంతముగ అమలు చేయుటకు, జాగృతి కల్పించుటకు, జన బాహుళ్య సంబంధిత కార్యక్రమమును, సామాజిక ఆడిట్‌ను మరియు పర్యవేక్షణను చేసేటట్టు చూడడానికి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మరియు ఉప-జిల్లా స్థాయిలలో సంస్థాగతముగ పటిష్టవంతం చేయడం; మరియు

(ఎమ్) 24వ పరిచ్ఛేదము క్రింద వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను అమలు చేయటంలో పారదర్శకత, జవాబుదారీతనమును ఉండేటట్లు చూడడం కోసం ప్రక్రియలు.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే రాష్ట్ర శాసనమండలి అధివేశనమునందున్నచో ఆ అధివేశనములోను, అది అధివేశనములో లేనిచో వెనువెంటనే జరుగు అధివేశనములోనూ మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉభయసదనముల సమక్షమున ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములో గాని లేదా రెండు వరుస అధివేశనములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన అధివేశనముగాని, దాని వెనువెంటనే జరుగు అధివేశనముగాని ముగియు లోపల ఉభయ సదనములు ఆ నియమములో ఏదైనా మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దుచేయుటకు అంగీకరించినచో ఆ మార్పు లేక రద్దు అధిసూచింపబడు తేదీ నుండి ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగి ఉండును లేక సందర్భానుసారముగ రద్దగును. అయినప్పటికి, అట్టి మార్పులేక రద్దు వలన ఆ నియమము క్రింద అంతకు పూర్వం చేయబడినదేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

28. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుజరుపుటలో ఏదేని చిక్కు ఉత్పన్నమైనచో, ప్రభుత్వము, ఉత్తర్వు ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేకుండా ఆ చిక్కును తొలగించుటకు ఆవశ్యకమని లేదా సముచితమని తమకు తోచినట్టి నిబంధనలను లేక ఆదేశములను చేయవచ్చును: చిక్కులను తొలగించుటకు అధికారము.

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి గడిచిన పిమ్మట అట్టి అధికారమును వినియోగించరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతీఉత్తర్వును, దానిని చేసిన వెంటనే రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

భారత రాజ్యాంగపు ప్రస్తావనలో ఇతర విషయములతోపాటు భారతదేశము నందలి పౌరులెల్లరుకు న్యాయము, సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు సమాన హోదాలను కలిగించుటకు తీర్మానించినది.

శాసనములు చేయడంలోను, భారత సంవిధానపు భాగము-IV క్రింది 46వ అనుచ్ఛేదము ననుసరించి బలహీనవర్గాల వారి హితముల కొరకు విద్య, ఆర్థిక హితముల విషయములో ప్రత్యేకమైన శ్రద్ధవహించి వారి పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంవిధానపు సదరు భాగము యొక్క రాష్ట్ర విధాన నిర్ణయంలోని ఆదేశిక సూత్రములను వర్తింపజేయడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యముగా ఉండవలెను.

రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారిని అభివృద్ధిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము కృతనిశ్చయముతో ఉన్నది. వెనుబడిన తరగతుల వారి సామాజిక, ఆర్థిక మరియు విద్యావిషయిక అభివృద్ధిని రాష్ట్రాభివృద్ధి భాగములో చేర్చడం జరిగింది. ప్రత్యేకంగా వారి కోసం విద్య మరియు ఉపాధిలో సమర్థవంతమైన చర్యల నిమిత్తము వివిధ సంక్షేమ కార్యకలాపముల ద్వారా కేవలం వారి కొరకే 29% రిజర్వేషనులు సమకూర్చడం జరిగింది. విధాన నిర్ణయ పాత్రలో వెనుకబడిన తరగతుల వారికి ప్రవేశం కల్పించేందుకు రాష్ట్ర స్థానిక సంస్థలన్నింటిలో కనీసం 34% ప్రాతినిధ్యం మేరకు ఉండేందుకు వీలుగా చర్య తీసుకోవడం జరిగింది.

ప్రభుత్వము, రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులవారి సర్వతోముఖాభివృద్ధి కొరకు మరింత శ్రద్ధ వహించేందుకుగాను రాష్ట్రం మొత్తం ప్రణాళిక వ్యయపు నిధులలో కొంతమేరకు వీరి కొరకే కేటాయించడం జరిగింది. వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికి, వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక క్రింద 2015-16 ఆర్థిక సంవత్సరములో, వైయక్తిక వ్యక్తులు/కుటుంబాల వారు /వెనుకబడిన తరగతుల నివాస స్థానములకు ప్రత్యక్షంగా పెద్ద పరిమాణంలో ప్రయోజనాలు చేకూర్చేందుకు నిధుల నుండి కొంత మేర, కేవలం వారికోసమే కేటాయించడం జరిగింది. తద్వారా వారి అభివృద్ధిలోని అంతరాలను పూరించడానికి వీలవుతుంది.

వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికను న్యాయబద్దంగా జరిగేటట్లు చూసేందుకు ప్రభుత్వము, అనుసూచిత కులాల ఉప-ప్రణాళిక/గిరిజన ఉప-ప్రణాళికా చట్టము, 2013 ప్రకారంగానే వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళికా చట్టమును చేయాలని నిర్ణయించింది.

తదనుసారంగా, శాసనము చేయుటకు మరియు సదరు శాసనములో ఈ క్రింది విషయములను నిబంధించుటకు నిర్ణయించడమైనది:

(i) ప్రణాళిక వ్యయముల నుండి వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధిని ప్రత్యేకించడం.

(ii) వివిధ శాఖలకు వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక నిధిని కేటాయించటం.

(iii) వెనుకబడిన తరగతుల ఉప-ప్రణాళిక వ్యయమును ఆపాదించేందుకైన ప్రమాణాలతోపాటు వెనుకబడిన తరగతుల జనాభా/ప్రాంతములను మెరుగైన లక్ష్యాన్ని చేరుకోవడం కోసం నిర్దిష్టపరచబడు ఉప-ప్రణాళిక నిధుల కేటాయింపు కొరకు నిర్ణయ ప్రమాణములు.

(iv) వెనుకబడిన తరగతుల మధ్య అభివృద్ధిలో సమధర్మాన్ని ప్రోత్సహించడం.

(v) ఉప-ప్రణాళికలు స్పష్టముగా విశదీకరించబడుట కొరకు ప్రణాళిక మరియు మదింపు ప్రక్రియ.

(vi) సమర్థవంతంగ అమలుచేయుట, పర్యవేక్షించుట మరియు అంచనా వేయుట కొరకు రాష్ట్ర,జిల్లా స్థాయిలలో సంస్థాగత యంత్రాంగములను పటిష్టపరచవలసి వుండుట.

(vii) పథకములను అమలుచేయుటలో రాష్ట్ర ప్రభుత్వములోని అన్ని స్థాయిలలోను పారదర్శకత మరియు జవాబుదారీతనమును ఉండేటట్టు చూడటం.

(viii) ఫలితములను పర్యవేక్షించడానికి ఒక సమగ్రమైన నిర్వహణ సమాచార వ్యవస్థను నెలకొల్పడం.

(ix) ప్రతి సంవత్సరము ఉప-ప్రణాళికల యొక్క సామాజిక ఆడిటును ఏర్పాటు చేయడం.

ఈ బిల్లు పై లక్ష్యమును సాధించుటకు ఉద్దేశించినది.

**కింజరపు అచ్చెన్నాయుడు,**
వెనుకబడిన తరగతుల సంక్షేమము,
రవాణా, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 3, 4, 5, 8, 9, 15, 16, 17(డి), 18(1), 20, 21, 23, 24(2), 27 మరియు 28 వాటిలో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీ చేయుటకు లేదా నియమములను చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి. మరియు అట్లు చేయబడిన నియమములు లేక జారీచేయబడిన అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

**కింజరపు అచ్చెన్నాయుడు,**
వెనుకబడిన తరగతుల సంక్షేమము,
రవాణా, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఉపప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళిక రచన, కేటాయింపు మరియు వినియోగము) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కింజరపు అచ్చెన్నాయుడు,**
వెనుకబడిన తరగతుల సంక్షేమము,
రవాణా, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

---x---

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.